بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 16.09.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) తఆలా అన్‌హు జీవిత చరిత్ర సంఘటనలు, సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 16.09.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) కాలములోని ఘనకార్యముల ప్రస్తావన కొనసాగుతుండెను. ఈ పరంపరలో జిమ్మీల హక్కుల గురించి కొన్ని వివరములు గలవు. జిమ్మీలు అనగా ముస్లిం ప్రభుత్వ విధేయత స్వీకరించి తమ మతమును ఆచరిస్తున్న వారి రక్షణ బాధ్యతను ముస్లిములు తీసుకొందురు. వీరికి సైనిక సేవలు, జకాత్ చెల్లింపు మినహాయింపు వుంటుంది. ఇటువంటి జిమ్మీలలోని యువకులు, ఆరోగ్యవంతులు, సంపాదించగల వ్యక్తుల నుండి నాలుగు దిర్హమ్‌లు వార్షికంగా వసూలు చేసేవారు. వృద్ధులు, వికలాంగులు, బీదలు, పిల్లలకు ఇది వర్తించదు. ఇంతేకాక వికాలంగులు, బీదలకు ఇస్లామీయ బైతుల్ మాల్ నుండి సహాయం అందించేవారు. ఇరాఖ్, సిరియా విజయముల కాలములో అనేక ముస్లిమేతరులు పన్ను చెల్లిస్తామని ఒప్పందము చేసుకొని జిమ్మీగా వుండుటకు అంగీకరించారు. వీరితో జరిగిన ఒప్పందములో వున్న అంశములు ఇట్లు గలవు. వారి ప్రార్థనామందిరములు, చర్చిలు ధ్వంసం చేయబడవు. యుద్ధము సందర్భములో శత్రువులు పారిపోయి కోటలలో తలదాచుకునేవారు. వారి ఇటువంటి కోటలు కూడ నేలమట్టం చేయబడవు. సాటింపు సందర్భమున, పండుగల సమయములలో శిలువ ఊరేగింపుకు అనుమతి వుండును.

హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలములో ఒక పెద్ద, సాటిలేని, అద్భుత ఘనకార్యము ఖుర్‌ఆన్‌ను ప్రోగు చేయుట. యమామా యుద్ధములో సుమారు 700 గౌవరనీయ పవిత్ర ఖుర్‌ఆన్ కంఠస్థ (హుఫ్ఫాజ్‌లు) అనుచరులు అమరులైనారు. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) ఖుర్‌ఆన్‌ను ప్రోగు చేయుటకు సంకల్పము కల్పించిరి. సహీ బుఖారీలో గల వివరముల ప్రకారము యమామా యుద్ధము తర్వాత హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి)ను హజ్రత్ అబూబకర్ (రజి) పిలిపించి, ఖుర్‌ఆన్‌ను ప్రోగు చేయుటకు హజ్రత్ ఉమర్ (రజి) సలహా ఇచ్చారని చెప్పారు. ఇలా ఈ పని హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి)కు అప్పగించబడెను. హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! దీని బదులు హజ్రత్ అబూబకర్ (రజి) ఒక పర్వతమును ఒక చోట నుండి మరో చోటకు మార్చాలని చెప్పినచో ఆ పని నాకు సులభమయ్యేది. ఇంకా హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) ఇట్లనిరి. నేను ఖుర్‌ఆన్‌ను ఖర్జూర కొమ్మలు, తెల్ల రాళ్లు, ప్రజల జ్ఞాపకాల ఆధారంగా సమకూర్చినాను. హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) ద్వారా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఒక సంపుటిలో

రచించారు. దీనిని సిద్దీఖ్ గ్రంథమని అంటారు. ఇది హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ హఫ్స బిన్తె ఉమర్ (రజి) వద్ద వుండెను. సిద్దీఖ్ గ్రంథమును అనుసరించి హజ్రత్ ఉస్మాన్ (రజి) కొన్ని ప్రతులు వ్రాయించిన తర్వాత తిరిగి హజ్రత్ హఫ్స (రజి)కు అప్పగించారు. హిజ్రి 54వ సం॥లో మర్వాన్ మదీనాకు పాలకుడైనప్పుడు దీనిని హజ్రత్ హఫ్స (రజి) నుండి తీసుకోదలచెను. కాని వారు (రజి) నిరాకరించారు. హజ్రత్ హఫ్స (రజి) అస్తమించిన తర్వాత మర్వాన్ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) నుండి ఈ గ్రంథమును తీసుకొని దీనిని వృథా చేసెను.

హజ్రత్ అలీ (రజి) ఇట్లనిరి. అల్లాహ్ తఆలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి)ను కరుణించుగాక! వారే అందరికంటే ముందు పవిత్ర ఖుర్ఆన్‌ను ఒక పుస్తక రూపంలో సురక్షితం చేశారు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. సత్యమేమనగా ప్రపంచములో పవిత్ర ఖుర్ఆన్ మాదిరిగా సురక్షితంగా ఏ ఇతర గ్రంథము లేదు. ఎందుకనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో మొత్తం పవిత్ర ఖుర్ఆన్ లిఖించబడెను. ఇది మొత్తం ఒక సంపుటి రూపంలో లేదనే విషయము నిజమే. కనుక హజ్రత్ అబూబకర్ (రజి) పవిత్ర ఖుర్ఆన్‌ను సమాకూర్చాలని ఆదేశించిరి. వ్రాయలని ఆదేశించలేదు. అప్పుడు పవిత్ర ఖుర్ఆన్ కాగితములను ఒక సంపుటి రూపంలో సమకూర్చాలని ఆదేశించు ఈ పదములు స్వయంగా ప్రోగు చేయాలని సంకల్పించబడెనని, వ్రాయుటకు కాదని తెలుపుతున్నవి. హజ్రత్ ఉస్మాన్ (రజి) ఖిలాఫత్ కాలములో ముస్లిములందరిని ఒక ఖిరత్ (పద్ధతి)ని అనుసరించేటట్లు ఆదేశించబడెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. ప్రథమ ఖలీఫా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్ని అధ్యాయములను పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో విన్న ప్రకారము ప్రోగు చేయుటకు తగిన ఏర్పాట్లు చేయించిరి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) తర్వాత ఖురైష్ నిఘంటువు ప్రకారము పవిత్ర ఖుర్ఆన్‌ను ఒక పద్ధతిలో సమకూర్చుటకు అల్లాహ్ తఆలా హజ్రత్ ఉస్మాన్ (రజి)ను అనుగ్రహించెను. ఇలా దీనిని అన్ని దేశములలో వ్యాపింపజేసెను.

హజ్రత్ అబూబకర్ (రజి)చే మొదటి సారి సంభవించిన పనులను "అవ్వలియాతె అబూబకర్' అని అంటారు. వాటి వివరములు ఇట్లు గలవు. వారు (రజి) అందరికంటే ముందుగా ఇస్లాం స్వీకరించిరి. మక్కాలో అందరికంటే ముందుగా తమ ఇంటి ఆరణలో మస్జిద్ నిర్మించుకొనిరి. మక్కాలో అందరికంటే ముందుగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను బలపరుస్తు మక్కా అవిశ్వాసులతో జగడమాడిరి. అందరికంటే మొదట వారు (రజి) ఇస్లాం స్వీకరించినందుకు హింస, దౌర్జన్యమును ఎదుర్కొంటున్న అనేక స్త్రీ, పురుష బానిలసకు స్వతంత్రత కల్పించిరి. మొట్టమొదటగా పవిత్ర ఖుర్ఆన్‌ను ఒక సంపుటిలో సమకూర్చిరి. అందరి కంటే ముందుగా వారు పవిత్ర ఖుర్ఆన్‌కు మస్‌హఫ్ (గ్రంధము) అని నామకరణం చేశారు. అందరికంటే ముందుగా పవిత్ర ఖలీఫాగా నియమించబడిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములోనే అందరికంటే ముందుగా అమీరె హజ్‌గా నియమించ బడిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములోనే అందరికంటే ముందుగా ముస్లిములకు (ఇమామ్‌గా) నమాజ్ చేయించారు. ఇస్లాంలో అందరికంటే ముందుగా బైతుల్ మాల్ స్థాపించారు. ముస్లిములు గౌరవ వేతనం నిర్ణయించిన మొదటి ఖలీఫాగా ఇస్లాంలో చరిత్ర సృష్టించారు. ఇదే విధంగా తమ ఉత్తరాధికారిని నియమించిన మొదటి ఖలీఫాగా వారు నిలిచినారు. ఖిలాఫత్‌గా ఎన్నికైన తర్వాత తన తండ్రి బ్రతికి వున్న మొదటి ఖలీఫాగా వారే నిలిచినారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఒక బిరుదు పొందిన మొదటి ఖలీఫాగా ఎన్నికైనారు. తమ నాలుగు తరాలకు అనుచరణ సౌభాగ్యము లభించిన మొదటి వ్యక్తిగా

వారు (రజి) నిలిచినారు. వారి తండ్రి అబూఖహాఫా (రజి) అనుచరుడు, హజ్రత్ అబూబకర్ (రజి) స్వయంగా అనుచరులు. వారి కుమారుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ (రజి), వారి మనువడు హజ్రత్ ముహమ్మద్ బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ (రజి). వీరందరు అనుచరులే.

హజ్రత్ అబూబకర్ (రజి) శరీర ఆకృతిని హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించారు. వారు గోధుమ రంగు కలిగి బక్కపల్చగా వుండేవారు. చెంపలపై మాంసము తక్కువుండేది. నడుము వంగి వుండేది. కండ్లు లోపలి వైపుకు వుండేవి. నుదుటు పొడుగ్గా వుండేది. హజ్రత్ అనస్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. వారు తమ కేశములకు రంగు వేసుకునేవారు. వారు (రజి) ఒక పక్షిని చూసి బహుశా నేను ఈ పక్ష వలె వుంటె ఎంత బాగుండును. ఇది ఎలాంటి ప్రశ్నలను ఎదుర్కోదు, జవాబుదారీ కాదని అనిరి.

హజ్రత్ అబూబకర్ (రజి) మృత్యువు సమీపించినప్పుడు హజ్రత్ ఆయిషా (రజి)తో ఇట్లనిరి. ఓ నా కుమార్తె! ప్రజలలో అందరికంటే ఎక్కువ నువ్వే నాకు ఇష్టమని నీకు తెలుసు. నేను నా ఫలానా భూమిని నీకు కానుకగా ఇచ్చాను. కాని నువ్వు దానిని స్వాధీనం చేసుకోలేదు. కనుక ఇప్పుడు నువ్వు దానిని తిరిగి ఇచ్చివేయవలెనని నేను ఆశిస్తున్నాను. తద్వారా నేను దానిని నా పిల్లలందరికి దైవ గ్రంథము ప్రకారము పంచి పెట్టెదను. నేను నా సంతానములో ఎవరికి అధిక ప్రాధాన్యత ఇవ్వలేదని నేను నా దేవుని వద్ద చెప్పోకోగలను.

అల్లాహ్ తఆలా వారిని ఖలీఫాగా చేసిన తర్వాత మరుసటి రోజు తమ దినచర్యలో భాగంగా బట్టల మూట తమ భుజాలపై పెట్టుకొని వ్యాపారము కొరకు బయలు దేరిరి. మార్గమధ్యలో వారికి హజ్రత్ అబూ ఉబైదహ్ (రజి), ఉమర్ (రజి) తారస పడిరి. వారు చెప్పినందుకు వారి కొరకు గౌరవ వేతనం నిర్ణయించబడెను. ఆ గౌరవ వేతనం ఏమనగా వారికి రెండు చద్దర్లు లభించేవి. అవి పాతబడి నప్పుడు వాటిని తిరిగి ఇచ్చి వేయగా క్రొత్తవి లభించేవి. ప్రయాణము కొరకు సవారీ, ఖిలాఫత్ కంటే ముందుగా ఖర్చులను బట్టి ఖర్చులు తీసుకునేవారు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హజ్రత్ అబూబకర్ (రజి) మొత్తం ముస్లిములకు చక్రవర్తిగా నియమించబడిరి. కాని వారికి ఏమియును లభించేది కాదు. ప్రజల ధనమును సంరక్షించేవారు. కాని ఆ నగదును వారు స్వయంగా ఖర్చు చేసేవారు.

వారి చేతి నుండి సవారి తాడు క్రింద పడిపోయినచో స్వయంగా ఒంటె దిగి తీసుకునేవారు. ఇలా ఎందుకు చేస్తున్నారిని ప్రశ్నించగా నా అభిమాన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను అడగవద్దని చెప్పారని సమాధానమిచ్చేవారు.

అబూబబకర్ (రజి) కు మాపై గల ప్రాధాన్యత ఏమిటి, మేము నమాజ్ చదివినట్లు వారు చదువుతారు, మేము ఉపవాసములు వున్నట్లు వారు ఉపవాసములు వుంటారని ప్రజలను అంటుండగా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వినిరి. బదులుగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అబూబకర్‌కు నమాజులు, ఉపవాసముల వలన కాక వారి హృదయములో వున్న పుణ్యము వలన ప్రాధాన్యత గలదు.

పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఒక సూక్తి విశ్లేషణ తెలుపుతు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ అబూబకర్ స్థాయి, గొప్పతనమును ఇట్లు ప్రస్తావించిరి. అల్లాహ్ తఆలా ఇక్కడ ఇట్లు తెలిపెను. నీకు సంపూర్ణ నమ్మకము కలుగనంత వరకు, అన్ని ముసుగులు, అంధకార తెరలు తొలగిపోయి నేను గతము కంటే వేరు అని, ఇప్పుడు క్రొత్త దేశము, క్రొత్త భూమి, క్రొత్త ఆకాశము, నేను నూతన ప్రాణి

అని తెలియనంత వరకు నువ్వు ప్రార్థన చేస్తుండుము. ఈ ద్వితీయ జీవితమునే సత్యమూర్తులు శేషము అని నామకరణం చేశారు. మానవుడు ఈ స్థాయికి చేరినప్పుడు అల్లాహ్ తఆలా ఆత్మ అతనితో ప్రాణము పోయును. అతనిపై దేవదూతలు అవతరింతురు. ఈ రహస్యము గురించియే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ (రజి) గురించి ఇట్లు తెలిపిరి. శవము భూమిపై నడుస్తున్నట్లు ఎవరైనా తిలకించదలచినచో అతడు అబూబకర్‌ను తిలకించవచ్చును. అబూబకర్ స్థాయి గొప్పతనము అతని బాహ్య కర్మల వలన కాక అది అతని హృదయములో వున్న దాని వలన గలదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఒకసారి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరి పంచె క్రిందికి జారుతుందో అతను నరకములో ప్రవేశించునని అనిరి. ఇది విని హజ్రత్ అబూబకర్ (రజి) ఏడవసాగిరి. ఎందకనగా వారి పంచె అలాగే వుండేది. నువ్వు వారి లో పరిగణించబడవని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. సారాంశమేమనగా ఉద్దేశ ముకు చాలా ప్రాధాన్యత గలదు. ఒకరి స్థాయి అంతస్థులను పట్టించుకొనుట కూడ చాలా ముఖ్యమే.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ విధేయత, ప్రవక్త సల్లంతో అభిమానము, పౌరుషం గురించి ఒక సంఘటన ఇట్లు గలదు. ఒకసారి హజ్రత్ అబూబకర్ (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి విచ్చిరి. అప్పుడు హజ్రత్ అయిషా (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కొంచెం గట్టిగా మాట్లాడుతుండిరి. దీనిని విని వారు (రజి) తట్టుకోలేక పోయిరి. కనుక తమ కుమార్తె హజ్రత్ ఆయిషా (రజి)ను కొట్టడానికి ముందుకు వచ్చిరి. ఇది చూసి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మధ్యలోకి చొచ్చుకొని వచ్చిరి. హజ్రత్ అబూబకర్ (రజి) వెళ్లిపోయిన తర్వాత చూశావా? నేను నిన్ను నీ తండ్రితో ఎలా రక్షించానో హాస్యముగా అని హజ్రత్ ఆయిషా (రజి) తో అనిరి. కొన్ని రోజుల తర్వాత హజ్రత్ అబూబకర్ (రజి) మరల వచ్చిరి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ ఆయిషా (రజి) చాలా సంతోషంగా మాట్లాడుతుండిరి. దీనిని చూసి హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లు వేడుకొనిరి. మీరు నన్ను మీ కలహములో చేర్చుకుంటిరి. ఇప్పుడు మీ ఆనందములో కూడ నన్ను భాగస్వామిగా చేయండి. ఇది విని మేము చేర్చుకున్నామని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి.

ఖుత్బా ముగింపులో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ ప్రస్తావన ఇంకా కొనసాగును. అన్షాఅల్లాహ్.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మఁయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమఁయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*